సాక్షి
అన్నమయ్య జిల్లా
బుధవారం | 21 | మే | 2025



గౌరవం లేదు.. వేతనం రాదు

కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి గౌరవ వేతనం అందడం లేదని, ఏ పనులు చేయించలేని పరిస్థితి నెలకొందని ఎంపీటీసీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. -8లో



ప్రజలకు వెన్నుపోటు

విద్యుత్ కొనుగోలుపై ప్రభుత్వం చీకటి ఒప్పందం చేసుకుని.. ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని వైఎస్ఆర్‌సీపీ నేతలు కొరముట్ల, అజయ్‌రెడ్డి విమర్శించారు. -8లో

మదనపల్లె : టమాటా ధరలు (10 కిలోలు)

	కనిష్టం	గరిష్టం
మొదటిరకం	రూ.100	రూ.123
రెండోరకం	రూ.60	రూ.90

మార్కెట్‌కు వచ్చిన మొత్తం సరుకు : 870 మెట్రిక్ టన్నులు



న్యూస్‌రీల్

హుండీ ఆదాయం లెక్కింపు



నగదు లెక్కిస్తున్న అధికారులు, సిబ్బంది

సంబేపల్లె: జిల్లాలో ప్రసిద్ధి చెందిన శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ అమ్మవారి ఆలయ హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు. బ్యాంక్ అధికారుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టారు. మొత్తం రూ.3,23,700 ఆదాయం వచ్చినట్లు ఈఓ కొండారెడ్డి తెలిపారు. ఈ నగదును బ్యాంక్ ఖాతాలో జమ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ఫారంపాండ్ పనుల పరిశీలన



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న పీడీ వెంకటరత్నం

గాలివీడు: మండలంలోని నూలివీడు గ్రామం చీమల చెరువుపల్లిలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న ఫారంపాండ్ పనులను ఉపాధి పీడీ వెంకటరత్నం మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ కూలీలకు అత్యధిక పనిదినాలు కల్పించి, ఆర్థిక భరోసా ఇవ్వాలని సూచించారు.. పీడీ వెంట ఏపీఓలు హరిబాబు, రామచంద్ర, టీఏ, ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

దేవదాయ భూములను పరిరక్షించాలి



మాట్లాడుతున్న కలెక్టర్ సి.శ్రీధర్

రాయచోటి : జిల్లాలోని దేవదాయ శాఖ భూములను పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ ఛామకూరి శ్రీధర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్సు హాల్‌లో దేవాలయ భూముల పరిరక్షణపై జిల్లా స్థాయి భూ సంరక్షణ కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరియైన ధరకు వేలం నిర్వహించి భూములను లీజుకు ఇవ్వాలని ఆదేశించారు. దేవాలయాల్లో పారిశుధ్య కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలని పేర్కొన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, దేవదాయశాఖ అధికారి సి.విశ్వనాథ్, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, టెంపుల్ ఈఓలు, తనిఖీదారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఒకటే గమ్యం → గమనం

- వైఎస్సార్‌సీపీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పని చేయాలి
- సంస్థాగతంగా మరింత బలోపేతం అయ్యేందుకు ప్రణాళిక
- అన్ని విభాగాలు, అనుబంధ కమిటీల్లో నాయకులను నియమించేలా కసరత్తు
- ప్రభుత్వ నియంతృత్వ పోకడలపై పోరాడేందుకు వ్యూహ రచన
- కార్యకర్తలతోపాటు నాయకులు, శ్రేణులు కదనోత్సాహంతో ముందుకు సాగాలని నేతల పిలుపు



రాయచోటిలోని పార్టీ కార్యాలయంలో సమీక్ష నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ కీలక నేతలు

సాక్షి రాయచోటి: 'కూటమి సర్కారు అధికార పగ్గాలు చేపట్టి ఏడాది కాకమునుపే ప్రజల్లో తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వచ్చింది.. ప్రభుత్వం అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు వైఎస్సార్‌సీపీ శ్రేణులు సమరోత్సాహంతో తిప్పికొట్టాలి. అంతేకాకుండా ప్రజల సంక్షేమం కోసం పార్టీ శ్రేణులు ఎప్పటికప్పుడు కూటమిపై ఆందోళన బాట పట్టాలి. భవిష్యత్తులో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడం తథ్యం. యువత, పార్టీ నేతలు, అనుబంధ విభాగాలు, పార్టీ శ్రేణులు, సానుభూతిపరులు, అభిమానులు రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ ప్రజల్లో విశ్వసనీయత పెంచాలి. తద్వారా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపడటంతోపాటు తిరుగులేని విధంగా దూసుకు వెళ్లేలా ప్రతి ఒక్కరూ పాటుపడాలి' అని పార్టీ కీలక నేతలు పిలుపునిచ్చారు. అందుకు సంబంధించి మంగళవారం అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలోని పార్టీ కార్యాలయంలో జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, రాజంపేట పార్లమెంటు పరిశీలకులు, కడప నగర మేయర్ కొత్తమద్ది సురేష్‌బాబు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కొరముట్ల శ్రీనివాసులు, పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మదనపల్లె పార్టీ ఇన్‌చార్జి నిసార్ అహ్మద్‌తోపాటు పలువురు నేతలు పార్టీకి సంబంధించిన అనేక అంశాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, అనుబంధ విభాగాల పటిష్టత, ఇతర అనేక అంశాలపై చర్చించారు.

అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పని చేయాలి

అన్నమయ్య జిల్లాలోని అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తలతోపాటు పార్టీ శ్రేణులు, అనుబంధ విభాగాల నాయకులు, ఇతర పార్టీ శ్రేణులు వైఎస్సార్‌సీపీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పని చేయాలని నేతలు పిలుపునిచ్చారు. అంతేకాకుండా కలిసికట్టుగా ముందుకు వెళుతూ ప్రజా ఆందోళనల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని.. ప్రభుత్వం

బలోపేతమే ధ్యేయం

జిల్లాలోని అన్ని నియోజకవర్గాలతోపాటు మండలాలు, గ్రామాల్లో పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేద్దామని ప్రతిన బూనారు. ప్రధానంగా మండల కమిటీలతోపాటు నియోజకవర్గ, జిల్లా అనుబంధ కమిటీలను ఎప్పటికప్పుడు సకాలంలో వేసుకుని.. అందులో అన్ని వర్గాలకు సముచితన్యాయం కల్పించడం ఒక లక్ష్యం కాగా.. మరో పక్క వైఎస్సార్‌సీపీని బలోపేతం చేయడంతోపాటు అన్ని విధాలుగా ప్రభుత్వంపై పోరాటానికి ముందుండేలా సమాయత్తం చేశారు.

అన్యాయం చేసిన వారికి పార్టీ తరుపున పోరుబాట చేపట్టేలా కార్యకర్తలు ముందుండాలన్నారు. ఇప్పటికే కూటమి సర్కార్‌కు ప్రజల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమవుతోందని.. ఇంతకుమునుపు ఏ ప్రభుత్వానికి ఏడాదిలోపే ఇంత వ్యతిరేకత కనిపించలేదని అభిప్రాయపడ్డారు. సూపర్‌సిక్స్ అమలు చేయకపోగా, ఇతర సంక్షేమాన్ని అందించని వైనాన్ని ప్రజలు చర్చించుకుంటున్నారని ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ప్రతి కార్యకర్త, పార్టీ శ్రేణులు, నాయకులు అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అందరూ కదం తొక్కుతూ కదలాలని.. అధికారంలోకి రావడమే లక్ష్యంగా పని చేయాలని వారు సూచించారు.

ప్రభుత్వ నియంతృత్వ పోకడలపై పోరుబాట

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న నియంతృత్వ పోకడలపై ఎప్పటికప్పుడు పోరుబాట పట్టేలా నేతలు పథక రచన చేశారు. వైఎస్సార్‌సీపీ కీలక నేతల సమీక్ష సందర్భంగా.. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు ఉద్యమబాట పట్టాలని నిర్ణయించారు. అంతేకాకుండా అధిష్టానం ఆదేశాల మేరకు వివిధ కార్యక్రమాలు చేపడుతూనే మరోపక్క అన్నమయ్య జిల్లాలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అండగా నిలువాలని నిర్ణయించారు. కూటమి అరాచకాలు, భూకబ్జాలు, బెదిరింపులు, అక్రమ వ్యవహారాలపై పోరుబాట పట్టాలని సంకల్పించారు. రానున్న కాలంలో కూటమి ప్రభుత్వ ఆగడాలను అడ్డుకోవడంతోపాటు ప్రజలకు మద్దతుగా నిలవాలని సమీక్షలో ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు.



రాజంపేట పార్లమెంటు పరిశీలకులు సురేష్‌బాబుకు సన్మానం



రాజంపేట పార్లమెంటు పరిశీలకులు సురేష్‌బాబును సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ కీలక నేతలు

అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంటు పరిశీలకునిగా ఎన్నికైన కడప నగర మేయర్ సురేష్ బాబును నేతలు సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, పార్టీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మదనపల్లె పార్టీ ఇన్‌చార్జి నిస్సార్ అహ్మద్ తదితరులు సురేష్‌బాబును సత్కరించారు. ఆయనకు బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

హార్సిలీహిల్స్ సుందరీకరణకు ప్రణాళిక

- జేసీ ఆదర్శ్‌రాజేంద్ర



హార్సిలీహిల్స్‌పై పరిశీలన చేస్తున్న జేసీ, అధికారులు

బి.కొత్తకోట: మండలంలోని పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్ అభివృద్ధి, సుందరీకణ కోసం ప్రణాళిక అమలు చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఆదర్శ్‌రాజేంద్ర తెలిపారు. మంగళవారం ఆయన మదనపల్లె సబ్‌కలెక్టర్, హార్సిలీహిల్స్ టౌన్‌షిప్ కమిటీ చైర్మన్ మేఘస్వరూప్, తహసీల్దార్ మొహమ్మద్ అజారుద్దీన్, పీకేఎం ముడా ఇంజినీర్లు, డీఈ సూర్యనారాయణతో కలిసి కొండపై విస్తృతంగా పరిశీలనలు నిర్వహించారు. కొండపై అతిథిగృహాలు, గాలిబండ, జిడ్డు సర్కిల్, స్విమ్మింగ్ పూల్, గవర్నర్‌బంగ్లా తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఎక్కడెక్కడ అభివృద్ధి పనులు చేపట్టాలి, సుందరీకణ పనులు చేయాలి, వాటికి సంబంధించి ఎలాంటి చర్యలు చేపట్టాలి అనే అంశాలపై సమీక్ష చేశారు. రెవెన్యూ అతిథిగృహం ప్రయివేటుకు అప్పగించగా.. దాన్ని ఎప్పటి లోగా ప్రారంభిస్తారని జేసీ లీజుదారునితో చర్చించారు. రెండు వారాల్లో ప్రారంభిస్తామని చెప్పగా.. త్వరితగతిన పనులు పూర్తి చేసి పర్యాటకులకు గదులను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం జేసీ మీడియాతో మాట్లాడుతూ గాలిబండ వద్ద సందర్శకులు ప్రకృతి అందాలను తిలకించేందుకు బెంచీలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిడ్డు సర్కిల్ ప్రాంతాన్ని సుందరీకరిస్తామని, పర్యాటకులు వినియోగించే ప్లాస్టిక్ వస్తువులు రోడ్లపై పారబోయకుండా డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. అరకు కాఫీ హౌస్‌ను ప్రారంభించడం, కొత్త టాయిలెట్ల నిర్మాణ పనులు చేపడుతామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

వేసవిలోనూ మంచు కురిసే..



గుర్రంకొండ పట్టణాన్ని కప్పేసిన మంచుదుప్పటి



హిమపాతాన్ని తలపిస్తున్న కొండ

వేసవిలోనూ మంచు కురుస్తుండటంతో.. జనం మైమరిచిపోతున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో.. వాతావరణంలో విభిన్న మార్పులు చోటుచేసుకున్నాయి. వేసవి కాలంలోనూ శీతాకాలం ఛాయలు కనిపిస్తున్నాయి. నాలుగు రోజుల క్రితం వరకు ఎండలు, ఉక్కపోతతో జనం అల్లాడిపోయారు. అంతలోనే వాతావారణం చల్లబడటంతో.. కొంత ఉపశమనం పొందుతున్నారు. మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో చల్లటి గాలులు వీస్తున్నాయి. అలాగే అక్కడక్కడా పొగ మంచు కురుస్తుండటం విశేషం. కొండలు, గుట్టలతోపాటు ఊర్లను సైతం మంచుదుప్పటి కప్పేస్తోంది. ఉదయం 8.30 గంటల వరకు ఈ దృశ్యాలు కనిపిస్తుండటం విశేషం. దీన్ని చూసిన జనం సంభ్రమాశ్చర్యాలకు గురవుతున్నారు.


– గుర్రంకొండ

'యోగాంధ్ర'ను విజయవంతం చేయాలి

రాయచోటి: జిల్లాలో యోగాంధ్ర 2025 కార్యక్రమాలను ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సి.శ్రీధర్ అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో యోగాంధ్ర 2025, ప్రతి రోజు చెత్త సేకరణ, ప్రభుత్వ పథకాల అమలుపై అన్ని శాఖల అధికారులు, సబ్ కలెక్టర్లు, ఆర్డీఓ, మున్సిపల్, డివిజన్, మండల స్థాయి అధికారులతో మంగళవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పైవాటి అమలు కోసం తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. జూన్ 21న విశాఖపట్నంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమక్షంలో జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లాల్లో యోగాంధ్ర 2025పై ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందన్నారు. సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కన్నేశారు.. కమ్మేస్తున్నారు!

- ప్రభుత్వ భూమి ఆక్రమణకు యత్నం
- అధికారులు అడ్డుకుంటున్నా.. వదలని అక్రమార్కులు
- కబ్జాదారులకు కూటమి నేతల అండ
- సరిహద్దులు లేకపోవడంతో చెలరేగుతున్న వైనం



చిట్టిబోయనపల్లె ప్రభుత్వ భూమిలో కబ్జాదారులు వేసిన మట్టి కుప్పలు

గుర్రంకొండ: ప్రభుత్వ భూములపై కొందరు అక్రమార్కులు కన్నేసి.. కబ్జా చేస్తున్నారు. అధికారులు అడ్డుకుంటున్నా.. పట్టువదలని విక్రమార్కుల్లా ప్రయత్నం చేస్తున్నారు. కూటమి నేతల అండతో ముందుకు సాగుతున్నారు. మండలంలోని గుర్రంకొండ పంచాయతీ చిట్టిబోయనపల్లె రెవెన్యూ గ్రామ సమీపంలో సర్వే నంబరు 87/8లో 2 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇది గుర్రంకొండ పట్టణ సమీపంలో.. జాతీయ రహదారి 340 పక్కనే ఉండటంతో.. భారీగా విలువ చేస్తోంది. ఈ భూమికి సంబంధించి ఇంత వరకు ఎవరికీ పట్టాలు ఇవ్వలేదు. ఈ ప్రాంతంలో ఎకరం రూ.2 కోట్ల వరకు పలుకుతోంది. దీంతో కొంత మంది కబ్జాదారుల కన్ను పడింది. గుట్టుచప్పుడు కాకుండా సొంతం చేసుకోవడానికి విశ్వప్రయత్నాలు చేశారు. వారి నుంచి కాపాడుకోవడానికి రెవెన్యూ అధికారులు నెలన్నర క్రితం సర్వే పనులు చేపట్టారు. జేసీబీతో సరిహద్దుల వద్ద కందకాలు తవ్విస్తుండగా.. వాటిని కొంత మంది కూటమి నేతలు అడ్డుకుని రెవెన్యూ అధికారులను అక్కడి నుంచి పంపించి వేసిన సంఘటనలు చోటు చేసుకొన్నాయి.

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

కొన్నాళ్లు గుంభనంగా ఉన్న కబ్జాదారులు అప్పట్లో మళ్లీ తమ ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో నెల క్రితం తహసీల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సదరు స్థలంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. సర్వే నంబరు 87/8లో ఎవరికీ పట్టాలు ఇవ్వలేదని, ఇందులో ఎవరైనా ప్రవేశించినా, ఆక్రమించుకోవడానికి ప్రయత్నించినా చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరిస్తూ బోర్డులు ఏర్పాటు చేశారు.

మళ్లీ మొదలైన కబ్జా యత్నాలు: కొన్నాళ్లు వేచి చూసిన కబ్జాదారులు మళ్లీ ఆ భూమిని ఆక్రమించే ప్రయత్నాలు మొదలు పెట్టారు. రెండు రోజులుగా ముమ్మరం చేశారు. ఆ భూమిలో ఉన్న వేప తదితర చెట్లను మెల్లమెల్లగా నరికి వేస్తున్నారు. ఇప్పటికే కొన్ని చెట్లను నేలకూల్చి తరలించేసి.. భూమిని చదును చేసే ప్రయత్నాలు ప్రారంభించారు. సదరు భూమిలో చాలా చదును చేసే పనుల్లో భాగంగా.. బయటి ప్రాంతాల నుంచి మట్టిని పెద్ద ఎత్తున తీసుకొచ్చారు. ఇప్పటికే మట్టికుప్పలు దర్శనమిస్తుండటం గమనార్హం. రెవెన్యూ అధికారుల ఉదాసీనతను ఆసరాగా చేసుకొని రోజురోజుకు భూమి ఆక్రమణ పనులు మెల్లగా మొదలు పెడుతున్నారు.

ముందుకు సాగని సర్వే పనులు

నెలన్నర క్రితం ఆగిపోయిన ప్రభుత్వ భూమి సర్వే పనులు.. మళ్లీ ముందుకు సాగడం లేదు. కేవలం బోర్డులు పెట్టి వదిలేయడంతో మళ్లీ కబ్జా యత్నాలు పుంజుకొంటున్నాయి. ఇప్పటికైనా అధికారులు సర్వే పనులు పూర్తి చేసి.. సరిహద్దులు నిర్ణయించి ప్రభుత్వ భూములు కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.





రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

చెట్ల నరికివేతను అడ్డుకున్నాం



చిట్టిబోయనపల్లె రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబరు 87/8లో ఉన్న ప్రభుత్వ భూమిలో కొంత మంది చెట్లను నరికివేస్తుండడంతో అడ్డుకొని పంపించి వేశాం. ఇప్పటికే సదరు భూముల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశాం. ఈ భూములకు సంబంధించి పూర్తి స్థాయిలో సర్వే చేయించి త్వరలోనే సరిహద్దులు ఏర్పాటు చేస్తాం. ఆ భూములు ఆక్రమణకు గురికాకుండా కాపాడుతాం.

– శ్రీనివాసులు, తహసీల్దార్, గుర్రంకొండ

అనుమతొకటి.. తరలించేది మరొకటి..

- తువ్వ మట్టి పేరుతో ఇసుక అక్రమ రవాణా
- టక్కోలు పెన్నా నదిలో జేసీబీ యంత్రాలతో తవ్వకాలు

సిద్దవటం: తువ్వ మట్టి తరలింపునకు అనుమతి పొంది.. ఇసుక అక్రమంగా తరలిస్తున్న ఉదంతమిది. సిద్దవటం మండలం టక్కోలు గ్రామనికి చెందిన ఒక వ్యక్తి భూమి సాగు కోసం తువ్వ మట్టి తరలింపునకు అనుమతి పొందారు. టక్కోలు సమీపంలోని పెన్నానది నుంచి.. వంద ట్రిప్పుల మట్టికి మండల రెవెన్యూ శాఖ అధికారుల నుంచి అనుమతి తెచ్చుకున్నారు. అయితే తువ్వ మట్టి ముసుగులో.. పెన్నా నదిలో జేసీబీ యంత్రాలతో ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు. ట్రాక్టర్ల ద్వారా కడపకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. మంగళవారం పట్టపగలు యథేచ్ఛగా తరలిస్తున్న దృశ్యం స్థానికులకు కనిపించింది. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన రెవెన్యూ, మైనింగ్, పోలీస్ శాఖల వారు పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. ఇదిలా ఉండగా గృహ నిర్మాణాల అవసరాలకే రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక తరలింపునకు అనుమతి ఇవ్వగా.. కొంత మంది కడపకు అక్రమంగా రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇలాగే జరిగితే పెన్నా నదికి వరదలు సంభవించినప్పుడు తమ భూములు కోతకు గురయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్



పెన్నానదిలో జేసీబీ యంత్రాలతో యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు

క్లుప్తంగా

మినీ మహానాడుకు బత్యాల, కస్తూరి డుమ్మా



మినీ మహానాడులో పాల్గొన్న రూపానందరెడ్డి, కెకె.చౌదరి తదితరులు

రైల్వేకోడూరు అర్బన్ : రైల్వేకోడూరు టీడీపీ ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన మినీ మహానాడుకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయుడు, టిడిపి రాష్ట్ర నిర్వహాక కార్యదర్శి, మాజీ ఇన్‌చార్జ్ కస్తూరి విశ్వనాథ నాయుడు హాజరుకాకపోవడంపై పలువురు టీడీపీ శ్రేణులు చర్చించుకున్నారు. స్థానిక రాజు రెసిడెన్సీలో మంగళవారం ముందస్తుగా టీడీపీ మహానాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కస్తూరి, బత్యాల వర్గీయులు హాజరుకాలేదు. గత నెలలో రూపానందరెడ్డి కార్యాలయం వద్ద బయటపడ్డ వర్గ విభేదాలు ఇంకా సమసిపోలేదని పలువురు గుసగుసలాడుకుంటున్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయిన ఇల్లు

ఓబులవారిపల్లె : విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో మండలంలోని జె.వడ్డిపల్లి గ్రామానికి చెందిన డి.నారాయణమ్మ ఇల్లు మంగళవారం దగ్ధమైంది. వేసవికాలం కావడంతో నారాయణమ్మ ఇంటి బయట నిద్రిస్తోంది. తెల్లవారుజామున విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో ఇంటిలో మంటలు వ్యాపించాయి. ఇరుగుపొరుగు మంటలు అదుపుచేసే లోగా వస్తువులు కాలిపోయాయి. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం రూ.1,50,000ల నగదు తెచ్చి ఇంట్లో ఉంచింది. ఆ డబ్బు కూడా కాలి బూడిదవడంతో ఆమె బోరున విలపించింది. సామగ్రి కాలిపోయి కట్టుబట్టలతో ఉన్నతనను ఆదుకోవాలని ఆమె వేడుకుంది.

ఉరి వేసుకుని బీటెక్ విద్యార్థి మృతి

పులివెందుల రూరల్ : పులివెందుల పట్టణంలోని అంబకపల్లి రోడ్డు సమీపంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని యువతి స్వాతి మృతిచెందింది. పోలీసుల కథన మేరకు.. వరప్రసాద్, కళావతిల కుమార్తె స్వాతి బీటెక్ పూర్తి చేసింది. ఉద్యోగం కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా రాకపోవడంతో జీవితం మీద విరక్తి చెంది ఫ్యాన్‌కు ఉరేసుకొని మృతి చెందినట్లు సీఐ చాంద్‌బాషా తెలిపారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గౌరవం లేదు.. వేతనం రాదు

పలువురు ఎంపీటీసీల ఆవేదన

కాశినాయన : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజాప్రతినిధులకు విలువ లేకుండాపోయిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గ్రామంలో ఏ పనులు చేయించలేని పరిస్థితి తమకు ఉండడంతో గౌరవం లేకుండాపోయిందని, దానికి తోడు కనీసం రెండేళ్ల నుంచి గౌరవ వేతనాలు అందలేదని పలువురు ఎంపీటీసీలు ఆరోపిస్తున్నారు. ఉమ్మడి కడప జిల్లాలో 559 మంది ఎంపీటీసీలు ఉన్నారు. వారికి ప్రతి నెలా రూ.3వేల గౌరవ వేతనం ఇవ్వాల్సి ఉంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రెండు విడతల్లో గౌరవ వేతనాలు చెల్లించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గత ప్రభుత్వం ఎంపీటీసీలకు చెల్లించలేకపోయింది. 2024 జూలై, 30న కొత్తగా కూటమి ప్రభుత్వం కొలువుదీరింది. అంతకుముందు పెండింగ్ వేతనాలతో పాటు దాదాపు రెండేళ్ల గౌరవ వేతనం రావాల్సి ఉంది. నేటికీ ప్రభుత్వం వాటిపై దృష్టి సారించలేదని పలువురు ఎంపీటీసీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలచే ఎంపికైన ప్రజాప్రతినిధులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి పథకాల్లో ప్రాధాన్యం ఇవ్వకుండా టీడీపీ నాయకులకు ప్రాధాన్యం ఇస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నరసాపురం మండల ప్రజాపరిషత్ కార్యాలయం

సర్వసభ్య సమావేశాలకే పరిమితం:
కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత సర్వసభ్య సమావేశాలకు హాజరుకావడం మినహా ప్రజల సమస్యలను పరిష్కరించలేకపోతున్నామని పలువురు ఎంపీటీసీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల స్థాయి అధికారుల సమస్యలను తీసుకువచ్చినా పట్టించుకున్న పాపాన పోవడంలేదని చెబుతున్నారు. కనీసం ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు తమను ఆహ్వానించక పోవడం దారుణమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిధులు మంజూరుపై తమకు కనీస సమాచారం ఇవ్వడం లేదని, వివక్షకు గురిచేస్తున్నారని వారు మండిపడుతున్నారు.

గౌరవ వేతనం మంజూరు చేయాలి

రెండేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనం తక్షణమే చెల్లించాలి. అలవెన్స్ కూడా ఇవ్వడం లేదు. గతంలో మాకు ఇస్తున్న నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టాం. ప్రస్తుతం నిధులు మంజూరు చేయకపోవడంతో అభివృద్ధి పనులు ఆగిపోయాయి. సర్వసభ్య సమావేశాలకే పరిమితం చేశారు. – సరిత, ఎంపీటీసీ, వరికుంట్ల, కాశినాయన మండలం

ఎంపీటీసీలు అంటే అంత అలుసా

ఎంపీటీసీలు అంటే కూటమి ప్రభుత్వానికి అలుసైపోయింది. అందరూ ఆర్థికస్తోమత కలిగిన వారిలా ప్రభుత్వం పరిగణిస్తోంది. రెండేళ్లకు పైగా వేతనాలు ఇవ్వకపోతే సభలు, సమావేశాలకు ఎలా రావాలి. ప్రభుత్వం పెండింగ్ వేతనాల చెల్లింపుపై స్పందించాలి. – నాగార్జున, ఎంపీటీసీ, ఇటుగుల్లపాడు, కాశినాయన మండలం

విద్యుత్ చీకటి ఒప్పందంతో ప్రజలకు వెన్నుపోటు

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు అర్బన్ : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం యూనిట్ రూ.2.60 పైసలతో ఒప్పందం చేసుకొంటే గగ్గోలు పెట్టిన కూటమి నాయకులు, ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలు.. సీఎం చంద్రబాబు తాజాగా యూనిట్ రూ.4.60తో ఒప్పందం చేసుకుంటే స్పందించరేమని రాష్ట్ర వైఎస్‌ఆర్‌సీపీ అధికార ప్రతినిధి కొరముట్ల శ్రీనివాసులు, మాజీ స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి ప్రశ్నించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అప్పుడు 2.60 పైసలతో సెకీతో ఒప్పందం చేసుకొంటే చంద్రబాబు, ఎల్లో మీడియా గగ్గోలు పెట్టాయన్నారు. ఇపుడు యాక్సిస్‌తో రూ.4.60 పైసలకు ఏరకంగా ఒప్పందం చేసుకుంటారు... ఇది కుంభకోణం కాదా అని ఎద్దేవా చేశారు. 25 ఏళ్ల ఒప్పందాలతో భవిష్యత్తు తరాలపై భారం మోపిన చంద్రబాబు ఏం చేసినా ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలు కిమ్మనకున్నాయని విమర్శించారు. రాష్ట్రానికి మేలు చేయడానికి సోలార్ ఎనర్జీపై కేంద్ర సంస్థ సెకీ నిబంధనల మేరకు అప్పటి ఏపీ ప్రభుత్వం యూనిట్‌కు రూ.2.60 పైసలతో కొనేందుకు ఒప్పందం చేసుకుంటే అమెరికాకు లింకులు పెడుతూ ప్రజలను పక్కదోవ పట్టిస్తూ రెండు పత్రికలు విష ప్రచారం చేసాయన్నారు ఇప్పుడు చంద్రబాబు మోపుతున్న భారాలు, తక్కువ కాలంలో చేసిన అప్పుల భారం వారికి కనపడడం లేదా అని ప్రశ్నించారు. ఏడాదిలో ప్రజలపై సుమారు రూ.15,835 కోట్లు విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో భారం మోపడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. సూపర్ సిక్స్ పథకాలు అందిస్తామని ఊదర కొడుతూ పేదలను నమ్మించి వంచన చేశారని పేర్కొన్నారు. మాజీ సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలలో అన్ని రంగాలు అభివృద్ధి చెందాయన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కొరముట్ల, అజయ్‌బాబు

వైఎస్సార్‌సీపీ మండల కమిటీల నియామకం

కడప కార్పొరేషన్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లాలోని పలు మండలాలకు మండల పార్టీ కమిటీలను నియమించినట్లు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

గుర్రంకొండ మండలి కమిటీ
ఉపాధ్యక్షులుగా టి.గణేష్, కేఎస్ గయాజ్, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.రాజ్ బాషా, ఎస్.ఇర్ఫాన్ బాషా,, గౌస్ అహ్మద్, జె.దామోదర్, కార్యదర్శులుగా షేక్ కమాల్‌బాషా,, ఎస్.కమాల్‌బాషా, ఎస్.అహ్మద్ బాషా,, పి.గుర్రప్ప, పి.ఇర్ఫాన్ అలీఖాన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎం.అలీఖాన్, ఎస్.సాదిక్‌బాషా, కె.రెడ్డి మోహన్, ఎస్.జాకీర్, కె.ఫయాజుద్దీన్, కె.సాదిక్‌బాషా,, ఎస్.చాంద్‌బాషా, ఎస్.ఖాజామోదీన్, ఎస్.షబ్బీర్, ఎస్.మునీర్, బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్‌జగదీష్‌రెడ్డి, ఎస్.పవన్‌కుమార్, ఆర్.వెంకట్రామన్, ఎం.రమేష్‌లను నియమించారు.

కలకడ మండలం
ఉపాధ్యక్షులుగా వై.హరినాథనాయుడు, ఎంఎస్ అక్రమ్‌బాషా, ప్రధాన కార్యదర్శులుగా పి.కుమార్‌రెడ్డి, లింగాల ప్రదీప్‌రెడ్డి, పి.అంజన్‌కుమార్, పి.చిన్న రెడ్డెప్ప, కార్యదర్శులుగా బి.సుబ్బునాయక్, డి.జగదీష్, ఎల్.బాబురెడ్డి,టి.శివారెడ్డి, డి.వెంకట రమణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా షేక్‌జాపర్‌వలీ, ఎంపీ బాషాఖాన్, పి.మురళి, జి.రెడ్డెప్పనాయుడు, జంపాల భాస్కర, బి.వెంకట రమణ, షేక్ బహదూర్, బి.వెంకట రమణ, ఎస్.ఉదయభాస్కర్, ఎస్.ఓబులేశు, వెంకట రమణారెడ్డి, షేక్ మహమ్మద్, రవికుమార్, మస్తాన్‌రెడ్డి, ఎంఎస్ సాదిక్‌బాషాలను నియమించారు.

కలికిరి మండలం
ఉపాధ్యక్షులుగా వి.వెంకటపతి, వి.బావాజీ, ప్రధాన కార్యదర్శులుగా సీపీ.శివకుమార్‌రెడ్డి, జి.గోపెమ్మ, ఎస్.రియాజ్ అహ్మద్, ద్వారకనాథరెడ్డి, కార్యదర్శులుగా సి.అమర్‌నాథరెడ్డి, కె.గోవిందరెడ్డి, ఎస్.జగన్నాథ కుమార్, ఎస్.జుబేర్ అహ్మద్, టి.గోపాలకృష్ణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బి.రెడ్డెప్ప, వీఆర్ మునెయ్య, ఎస్.రిజ్వాన్, మహమ్మద్ రఫీ, ఎస్‌పీఎస్ అల్తాఫ్, వి.వీరభద్రయ్య, ఎ.రామకృష్ణ, ఎన్.నాగరాజ, బి.రమ్య, సి.వెంకట రమణ, సి.నూరుల్లా, కె.ఆనంద రెడ్డి, ఎస్.జాహీద్, జి.గురునాథలను నియమించారు.

కేవీపల్లె మండలం
ఉపాధ్యక్షులుగా ఎం.రెడ్డెప్పరెడ్డి, కె.విజయభాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా పి.అబూబకర్, ఎం.రాజశేఖర్‌రెడ్డి, పి. అమర్‌నాథరెడ్డి, జి.బాలకృష్ణారెడ్డి, కార్యదర్శులుగా కె.వేణుగోపాల్‌రెడ్డి, ఎస్.గణేష్, వి.వెంకటన్న, ఎం.నాగసురేంద్రారెడ్డి, ఎస్.అమీర్ బాషా,, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా టి.వెంకటరమణారెడ్డి, ఎస్.యతికుమార్‌రెడ్డి, పి.వీరభద్ర, పి.సుధాకర్, ఎం.మునీంద్ర, సి.దానంరెడ్డి, ఎ.రామకృష్ణ, బి.మహేంద్రారెడ్డి, ఓ.వెంకట రమణ, టి.వెంకటరమణారెడ్డి, చంద్రయ్య, జి.ఆదినారాయణ, వై.వెంకట రమణారెడ్డి, పి.నాగసుబ్బారెడ్డి, పి.రెడ్డెయ్య, కె.వెంకట్రామిరెడ్డిలను నియమించారు.

పీలేరు మండలం
ఉపాధ్యక్షులుగా ఎస్.మస్తాన్, ఇబ్రహీం, ప్రధాన కార్యదర్శులుగా పీవీ.రమేష్‌రెడ్డి, వెంకటప్ప నాయుడు, ఎస్.శ్రీనాథరెడ్డి, బీడీ మహేశ్వర్‌రెడ్డి, కార్యదర్శులుగా జవహర్‌బాషా,, దాదావలీ, సురేష్‌రెడ్డి, రామిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మార్కెండేయరెడ్డి, ఎన్.దీపక్, ఎం.హరినాథ్, బుల్లెట్ శేఖర, మోహన్‌బాబు, సునీల్‌కుమార్, మహేష్‌నాయక్, ఎ.నాగరాజ, మధుసూదన్‌రెడ్డి, బి.గంగాధర్, శ్రావణ్, మల్లికార్జున, ఎస్.షరీఫ్, ఎస్.మహమ్మద్ షాకీర్, షాహుర్‌బాషాలను నియమించారు.

వాల్మీకిపురం మండలం
ఉపాధ్యక్షులుగా కె.లక్ష్మినారాయణరెడ్డి, వి.శంకర, ప్రధాన కార్యదర్శులుగా జి.రెడ్డిశేఖర్‌రెడ్డి, వి.రమణ, పి.వెంకట రమణారెడ్డి, కె.రంజిత్‌కుమార్, కార్యదర్శులుగా ఎం.ఓబుల్‌రెడ్డి, ఎం.అశోక్‌కుమార్‌రెడ్డి, పి.పాల్‌రెడ్డి, చలపతి, ఎన్.శ్రీరామ్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జి.మునీశ్వర,ఎ.సుధాకర్‌రెడ్డి, ఎ.నాగరాజా, ఎం.ముబాకర్, డి.రెడ్డెప్ప, ఎస్.గౌస్ అహ్మద్, ఆర్.రెడ్డెప్పరెడ్డి, కె.బాలప్రకాశ్, సి.రాంప్రసాద్‌రెడ్డి, ఎస్.హరీష్, డి.ఈశ్వరయ్య, కె.రమణ, కె.సత్యం, కె.వెంకట రమణ, ఎన్.శంకర్‌రెడ్డి, పి.కుమార్‌లను నియమించారు.

గాలివీడు మండలం
ఉపాధ్యక్షులుగా కడప అమానుల్లా, కొమ్ముద్ది వెంకటాద్రి, ప్రధాన కార్యదర్శులుగా సీఎం.శివశంకర్‌రెడ్డి, ఇందుకూరి రమణారెడ్డి, బి.యోగాంజులురెడ్డి, పి.హరినాథరెడ్డి, కార్యదర్శులుగా ఎ.చంద్రశేఖర్, కె.ధర్మారెడ్డి, టి.అమర్‌నాథరెడ్డి, కె.రామ్మోహన్, బి.హనుమాన్‌నాయక్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కె.ఆంజనేయరెడ్డి, ఎస్.జమీల్, జి.వెంకట రమణ, వై.నరసింహనాయుడు, సి.తేజ, సి.రామాంజులురెడ్డి, టి.మహేంద్రబాబు, ఎ.సుధాకర్‌రెడ్డి, కె.ఓబులేశు, జి.రెడ్డెయ్య, ఎస్‌కే సిలార్‌బాష, డి.లోకేశ్వర్‌రెడ్డి, ఎం.మనోహర్ రెడ్డి, సి.పురుషోత్తంరెడ్డి, ఎస్.సోనికుమార్ నాయక్, ఎన్.ఇరగంరెడ్డిలను నియమించారు.

రామాపురం మండలం
ఉపాధ్యక్షులుగా కె.ఆదినారాయణరెడ్డి, రఘురామయ్య, ప్రధాన కార్యదర్శులుగా బి.రాజారెడ్డి, టి.ఆంజనేయులు, జిలాన్, శ్రీధర్‌రెడ్డి, కార్యదర్శులుగా డి.నారాయణ, ఎం.భక్తకుమార్, జి.అమృతనాయుడు, బి.రామాంజనేయులు, ఎం.రెడ్డెయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సంతూనాయక్, సి.వెంకట రమణ, ఎస్.అమర్‌నాథరెడ్డి, వెంకట రమణ, షేక్ అజీం, శంకర్‌రెడ్డి, కె.చలమారెడ్డి, టి.రమణ, ఎస్.వెంకట రమణ, ఆర్.వెంకట నారాయణరెడ్డి, జాఫర్, కృష్ణయ్య, బలరాం, రాఘవ, ఎం.రెడ్డెప్పరెడ్డిలను నియమించారు.

రాయచోటి మండలం
అధ్యక్షులుగా షేక్ నవాజ్ అలీ, ఉపాధ్యక్షులుగా షేక్ నవాజ్ అలీ, ఎస్.యూసఫ్‌ఖాన్, ఎం.నాగేంద్ర, ప్రధాన కార్యదర్శులుగా బి.అర్షద్‌ఖాన్, షేక్ నశ్యం నూరుల్, గువ్వల జగదీష్, ఖాదర్, కార్యదర్శులుగా ఎస్‌కే ఖాజా వలీ, కె.జులుఫరుద్దీన్, షేక్ జిలానీబాషా,, షేక్ జావేద్‌బాష, లిఖిత్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా షేక్ ఓవైజ్, కె.అజిత్, పి.మహేష్, గౌస్‌బాషా,, ఉస్మాన్, అమీనుల్లా, పి.షఫీవుల్లా, అజ్మతుల్లా, అమీర్, జాకీర్ హుసేన్, ఎస్.అమీర్ అలీ, జి.తారిఖ్, మహబూబాషా,, మైనుద్దీన్, నన్ని కార్తీక్, ఆదినారాయణరెడ్డి, ఎం.వెంకట రమణ, రెడ్డి ఆంజనేయులు, డి.ప్రసాద్, జావేద్, అసద్, జబీవుల్లాఖాన్, మహమ్మద్ ఉమేర్, షన్ను, విజయశేఖర్, చింటూ, షేక్ సల్మాన్, ముజమ్మీల్ షేక్, జహీర్‌బేగ్, అఫ్రోజ్, షేక్ కరీముల్లా, షేక్ సిరాజ్, పఠాన్ ఖలీల్‌లను నియమించారు.

సంబేపల్లె మండలం
ఉపాధ్యక్షులుగా వి.వెంకట రమణారెడ్డి, జి.వెంకట రమణ, ప్రధాన కార్యదర్శులుగా కె.శ్రీధర్‌రెడ్డి, డి.నభూషణ్‌రెడ్డి, డి.కిశోర్‌కుమార్‌రెడ్డి, వై.బ్రహ్మానందరెడ్డి, కార్యదర్శులుగా కేవీ రమణారెడ్డి, ఎస్.భాస్కర్‌రెడ్డి, పి.మురళీమోహన్‌కుమార్‌రెడ్డి, ఎస్.అన్నారెడ్డి, ఎం.వెంకటరమణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా వి.వేణుగోపాల్‌రెడ్డి, కె.లక్ష్మికర్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, కె.శివారెడ్డి. ఎ.రామచంద్ర, నూర్ అహ్మద్, కె.శివయ్య, ఎన్.నాగిరెడ్డి, పి.శేఖర, పి.వెంకటేశ్, జె.రెడ్డెప్ప, ఎం.వెంకటేశ్, టి.పెంచలయ్య, బి.నాగరాజు, జె.కుళ్లాయప్పలను నియమించారు.

కురబలకోట మండలం
ఉపాధ్యక్షులుగా డి.అశోక్‌కుమార్‌రెడ్డి, వి.ముస్తాక్, ప్రధాన కార్యదర్శులుగా ఎం.గోపీనాథ్‌రెడ్డి, వి.శంకర్‌రెడ్డి, కె.శివశంకర్, జి.రమేష్‌రెడ్డి, కార్యదర్శులుగా పి.రమణ, వేణుగోపాల్‌రెడ్డి, వై.నారాయణ, ఎస్.అంజద్, బి,తులసిరామిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఇ.చలపతి, ఎస్.మంజునాథ్, బి.వేణుగోపాల్‌రెడ్డి, ఆర్.శ్రీనివాసులు, బి.రవీంద్ర, ఎస్.సురేంద్రారెడ్డి, మునాఫ్, జి.సోమశేఖర్‌రెడ్డి, జి.నాగేశ్వర్, మహబూబ్‌అలీ, ఎస్.బావాజీ, ఎం.శ్రీనివాసులు, కె.మహబూబ్‌పీర్, ఈరప్ప, బాబు, సి.రమణారెడ్డి, శివలను నియమించారు.

పెద్దముడియం మండలం
ఉపాధ్యక్షులుగా సి.రెడ్డెప్పరెడ్డి, కె.జగన్‌మోహన్ ఆచారి, ప్రధాన కార్యదర్శులుగా ఎం.సుబ్బారెడ్డి, బి.సాంబశివారెడ్డి, ఎం.భాస్కర్, ఎం.సుధాకర్, కార్యదర్శులుగా ఎం.మహేశ్వర్, బి.మోహన్‌రెడ్డి, కె.రామాంజులు, ఎ.రామచంద్ర, బి.అబ్దుల్ మునాఫ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా డి.వెంకట శివయ్య, పి.ఆలంఖాన్, ఎం.అబ్దుల్లా, టి.అంజి, ఎం.శివయ్య, ఎస్.గౌస్‌మోద్దీన్, బి.గోపాల్‌నాయక్, పి.శ్రీనివాసులు, వై.లక్ష్మిపతి నాయుడు, బి.రవీంద్రనాయక్, పి.రమణారెడ్డి, ఎం.భాస్కర్ నాయక్, సి.ప్రతాప్‌రెడ్డి, జి.రామకృష్ణారెడ్డి, బి.రవీంద్ర, కె.ఓబుల్‌రెడ్డిలను నియమించారు.

తంబళ్లపల్లె మండలం
ఉపాధ్యక్షులుగా వెంకటరెడ్డి, మహేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా జె.జగదీష్, వాసుదేవరెడ్డి, బి.రెడ్డెప్ప నాయక్, కార్యదర్శులుగా షఫీ, బావాజాన్, చలపతినాయుడు, రమణారెడ్డి, మల్లప్ప, మధురాయల్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా రవి, శ్రీరాములు, శంకర్‌నాయక్, మురళీధర్, వి.ప్రభాకర్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, మహేష్, బి.రవీందర్‌నాయక్, డి.రమణారెడ్డి, ఎ.అంజన్‌కుమార్, ఆంజనేయులు, ఆర్.చిన్నప్ప, టి.మధు, బి.వెంకట రమణ, సి.శ్రీనివాసులును నియమించారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

రాజంపేట : మహిళకు మాయమాటలు చెబుతూ.. ఉన్న పాటుగా మెడలో గొలుసు లాక్కెళ్లిన సంఘటన మండలంలోని ఉప్పరపల్లెలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. ఉప్పరపల్లెలో ఉన్న ఓ మహిళ వద్దకు బైక్‌పై వచ్చిన ఇద్దరు ఈ అడ్రస్ ఎక్కడంటూ ఆరా తీశారు. ఆమెను మాటల్లోకి దించి అదును చూసి మెడలో నుంచి సరుడు అపహరించుకుపోయారు. పట్టపగలే జరిగిన ఈ సంఘటనతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. మన్నూరు పోలీసులు దొంగల కోసం గాలిస్తున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యలు పరిష్కరించేంత వరకు ఖాళీ చేసేది లేదు

ఓబులవారిపల్లె : మండలంలోని కాపుపల్లి, హరిజనవాడ, అరుంధతివాడ పునరావాస గ్రామాల్లో సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించేంతవరకూ ఖాళీ చేసేది లేదని ఆయా గ్రామాల ప్రజలు స్పష్టం చేశారు. స్థానిక ఎంపీడీఓ సభా భవనంలో మంగంపేట గ్రామస్థులతో తహసీల్దారు శ్రీధరరావు, సీపీవో సుదర్శన్‌రెడ్డి, తదితరులు అభిప్రాయ సేకరణ నిర్వహించారు. గ్రామస్తులు మాట్లాడుతూ పునరావాస కాలనీలో రామాలయ నిర్మాణం గ్రామ ఆలయ కమిటీకి అప్పగించాలని కోరారు. 72 ఎకరాల శ్మశాన స్థలాన్ని ఎపీఎండీసీ తీసుకని, రెండు ఎకరాలు మాత్రమే శ్మశానానికి ఏ విధంగా కేటాయిస్తారని వారు ప్రశ్నించారు. అన్ని కులాలకు 40 ఎకరాల స్థలం ఉండాలన్నారు. రాయలసీమ బూత్ కమిటీ అధ్యక్షుడు తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో 750కి పైగా కుటుంబాలకు పునరావాసం కలిపించాల్సి ఉందని, 150 కుటుంబాలకు పరిహారం అందించాల్సి ఉందన్నారు. మృతుల కుటుంబాలకు పరిహారం అందించి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు గుత్తిరెడ్డి హరినాథరెడ్డి, సర్పంచ్ మినుగు సుధాకర్, గ్రామస్థులు గుజ్జల శ్రీనివాసులురెడ్డి, కొలూరు రమణారెడ్డి, రాజగోపాల్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, దేవకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




గ్రామస్థులతో మాట్లాడుతున్న అధికారులు

సురభి లే అవుట్‌లో చోరీ

రూ.10 లక్షల విలువైన ఆభరణాల అపహరణ

మదనపల్లె రూరల్ : మండలంలోని పొన్నూటిపాలెం పంచాయతీ సురభి లే అవుట్‌లో సోమవారం చోరీ జరిగింది. సుమారు రూ.10 లక్షల విలువైన నగదు, బంగారు, వెండి ఆభరణాలు చోరీకి గురైనట్లు బాధితురాలు నాగపరిమళ తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేసింది. నక్కలదిన్నె సత్సంగ్ సమీపంలోని సురభి లేఅవుట్ రోడ్డులో శంకరరెడ్డి, నాగపరిమళ దంపతులు నివాసముంటున్నారు. సత్సంగ్ ఫౌండేషన్‌కు చెందిన స్వాస్థ ఆస్పత్రిలో నాగపరిమళ కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తోంది. సోమవారం ఆమె విధులకు వెళ్లగా భర్త శంకరరెడ్డి పట్టణంలోకి వచ్చాడు. విధులు ముగించుకుని ఇంటికి వచ్చిన నాగపరిమళ ఇంట్లో వస్తువులు చిందరవందరగా, బీరువా తలుపులు పగలగొట్టి ఉండడంతో చోరీ జరిగినట్లు నిర్ధారించుకుని భర్త శంకరరెడ్డికి విషయం తెలిపారు. ఆయన డయల్ 100కు ఫోన్‌చేసి పోలీసులకు సమాచారం అందించారు. తాలూకా సీఐ కళావెంకటరమణ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. బాధితులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. క్లూస్‌టీమ్ ద్వారా వేలిముద్రలు, ఆధారాలు సేకరించారు. అనంతరం మంగళవారం కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కళా వెంకటరమణ తెలిపారు. కాగా చోరీ ఘటనలో తమ ఇంట్లోని బీరువాలో ఉంచిన సుమారు 100గ్రాములకు పైగా బంగారు ఆభరణాలు, దాదాపు 400 గ్రాముల వెండి ఆభరణాలు, రూ.50వేల నగదు గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకు వెళ్లినట్లు బాధితులు తెలిపారు.



బీరువాను పగలగొట్టి చోరీ చేసిన దృశ్యం

తహసీల్దారుకు కోర్టు ధిక్కార నోటీసులు

రాయచోటి టౌన్ : సివిల్ కేసులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆదేశాల ధిక్కరణపై రాయచోటి తహశీల్దారు, మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లకు నోటీసులు జారీ చేసినట్లు భారత న్యాయవాదుల సంఘం ఉమ్మడి కడప జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ టి.ఈశ్వర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాయచోటి పట్టణంలోని బ్రాహ్మణ వీధికి చెందిన మల్లికార్జున స్థలం అదే వీధిలో ఉంటున్న బండి మురళి, బండి హారిణిలు దౌర్జన్యంగా ఆక్రమించుకొన్నారని జూనియర్ సివిల్ కోర్టులో కేసు దాఖలు చేశారని తెలిపారు. సదరు వ్యక్తులు ఆ స్థలంలోకి వెళ్లరాదని 121/23 కేసు నమోదు చేశారన్నారు. పాముల మల్లిఖార్జున ఆ స్థలంలోకి వెళ్లరాదని తెలిసినప్పటికీ రాయచోటి తహసీల్దార్ తన కార్యాలయానికి పిలిచి మల్లిఖార్జునకు వ్యతిరేకంగా మాట్లాడటంతోపాటు వారికి వ్యతిరేకంగా వచ్చిన వారికి అనుకూలంగా మాట్లాడటం కోర్టు దేశాలను ధిక్కరించడమేనని చెప్పారు. దానిపై తహశీల్దార్‌తో పాటు మున్సిపల్ కమీషనర్, టౌన్ ప్లానింగ్ అధికారికి నోటీసులు పంపడంతో పాటు ప్రైవేట్ కేసు కూడా చేయనున్నట్లు న్యాయవాది టి.ఈశ్వర్ తెలిపారు.